6వ పాఠం **అక్టోబర్ 31-నవంబరు 6**

ప్రవచనమునకు సంబంధించిన లేఖనములు

సబ్బాతు మధ్యాహ్నము **అక్టోబర్ 31**

ఈ వారమునకు చదువ వలసిన వచనములు : నిర్గమ 17:14, యెష 13:1, యిర్మీయా 36:17,18, రోమా 16:22, లూకా 1:1-4, యూదా 14, 15, 2వ కొరింథి 4:7.

కంఠతవచనం : "ఏలయనగా ఓర్పు వలనను, లేఖనముల వలనను, ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధకలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి" (రోమా 15:4).

దేవుడు స్వయముగా తానే వ్రాసిన కీర్తనను నీకు ఏ విధముగా నేర్పించాలని కోరుకుంటావు? ద్వితీ 32లో దేవుని యొక్క నడుపుదల క్రింద ఒక కీర్తనను మోషే వ్రాసెను. (ద్వితియో 31:19-22) ప్రవచనమునకు సంబంధించిన లేఖనములను వ్రాసేటప్పుడు బైబిలులో అనేకమైన కీర్తనలు ఉన్నప్పటికీ సాధారణముగా కీర్తనలను గూర్చి ఆలోచించుము, బైబిలులో వున్న కీర్తనలు దైవాదేశము వలన వ్రాయబడినవి. ఆ కీర్తనలలోని మాటలను దేవుడు తానే స్వయముగా చెప్పి వ్రాయించకపోయినను అవి కూడా దైవాదేశము మన కలిగిన మాటలే.

దేవుని వర్తమానాలను ప్రవక్తలు మూడు ప్రధానమైన విధాలుగా తెలియపరచెనని బైబిలు వివరించుచున్నది.

1. నోటి మాట ద్వారా లేక మౌఖికముగా
2. వర్తమానాలను వ్రాసి పెట్టుట ద్వారా
3. చిహ్నములు లేక అభినయించుట ద్వారా తెలియజేసేవారు.

ఈ వారం మనము లేఖనాలలో వ్రాయబడిన వర్తమానాలను గూర్చి మన దృష్టిని కేంద్రీకరిద్దాము. దేవుని వాక్యమును ఆయన వర్తమానికుల స్వంత మాటలలో అనగా ప్రసంగములు మరియు ఉపన్యాసముల రూపములో ప్రవక్తలు వ్రాసేవారని బైబిలు చెప్పుచున్నది.

వర్తమానములను వ్రాసే విధానములను, సాధారణ విషయాలను, చిత్రములు చూపించే విధమును గురించి చదువుకొనబోవుచున్నాము. ఇందులో వ్యాఖ్యాతగా ఉండి విషయాన్ని చెప్పుట, చరిత్ర, కవిత్వము, దుఃఖము, పత్రికలు వ్రాయుట వంటి కొన్ని విషయాలు మన పరిశీలనలోనికి రానైయున్నవి. వారు ఏ సందేశమును చెప్పదలుచుకున్నారో అది

పరిశుద్ధాత్మ నడిపింపులో ఎన్నికచేయబడిన స్త్రీ పురుషులు మాత్రమే మానవ భాషలో చెప్పిరి. ఈవారం వారు వ్రాసిన వర్తమానాలను చూచి అందులో సాహిత్య సంబంధమైన సహాయకుల యొక్క పాత్ర వంటి విషయాలను ఈ పాఠం చదివేటప్పుడు పరిగణలోనికి తీసుకుందాము.

నవంబరు 7, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేసిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనం చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం **నవంబరు 1**

వ్రాయుటకు పిలువబడెను

దేవుడు మానవ జాతితో సంభాషించుటకు మొదటగా నోటి మాట ద్వారా తన వర్తమానాలను ప్రవక్తల ద్వారా అందించెను. ఆ విధానములో కూడా వినబడే స్వరమును ఉపయోగించి లేక కలల్లో లేక దేవదూతల ద్వారా అందించాడు. అయితే మొట్టమొదటిసారి మోషేతో దేవుడు మాట్లాడి తన అనుభవములను దైవ ప్రేరేపితమైన దేవుడే మాట్లాడిన విషయం అన్నింటిని ఒక పుస్తకములో వ్రాయమని ఆదేశించెను.

బైబిలులో మొదటగా లిఖిత పూర్వకమైన వర్తమానము ఏమిటి? (నిర్గమ 17:14)

పాత నిబంధనలో దేవుడు తన ప్రవక్తలకు ఆయన మాటలను భద్రపరచి వాటిని తన ప్రజలకు చేరవేయవలసినదిగా ఆదేశాలివ్వడం జరిగింది. మోషేకు వలెనే యిర్మీయాకు కూడా దేవుడిలా చెప్పెను. నేను యూదా వారికి చేయనుద్దేశించు కీడంతటిని గూర్చి వారు విని నేను వారి దోషమును, వారి పాపములను క్షమించునట్లు తమ దుర్మార్గతను విడిచి పశ్చాత్తాపపడుదురేమో. (యిర్మీయా 36:3) భవిష్యత్తుకు సంబంధించి ఏమి సంభవించునో తెలుసుకోవాలనే ఆతృతకన్నా జరగబోయే ఆ సంఘటనల గూర్చి తెలుసుకొని ప్రజలను రక్షణలోనికి నడిపించాలనే ఉద్దేశము బలమైన కారణము.

అనేకమైన ప్రత్యేక పరిస్థితుల్లో దేవుని యొక్క వర్తమానికులు దేవుడు వారికి అనుగ్రహించిన వర్తమానములను వ్రాసిరి. అరణ్యములో ఉండగా మోషే బైబిలులోని మొదటి 5 పుస్తకములను వ్రాసెను. సౌలు చేత తరమబడుచున్న దశలో దావీదు తాను వ్రాసిన కీర్తనలలో ఎక్కువ భాగమును వ్రాసెను. (కీర్తనలు 52,54,57,59 చూడుడి) బబులోను మరియు మాదీయ పారసీక న్యాయస్థానములలో సేవ చేయబడుచుండగా దానియేలు తన దర్శనములను వ్రాసెను. వీటికి విరుద్ధముగా పౌలు చెరసాలలో బంధింపబడియున్నప్పుడు తన పత్రికలను ఎఫెసీ సంఘమునకు, ఫిలిప్పీ సంఘమునకు, కొలొస్సెయులకు మరియు ఫిలోమోనుకు వ్రాసెను. అదే విధముగా యోహాను పత్మాసు ద్వీపములో బహిష్కరణములో వుండగా ప్రకటన గ్రంథమును వ్రాసెను. దేవుని వర్తమానికులు దేవుని వర్తమానములను

వ్రాయుటకు ప్రభావితమైనపుడు వారు ఏ పరిస్థితుల్లో వున్నను పరిశుద్ధాత్మ వారిని శక్తిమంతులుగా చేసెను.

ఆశ్చర్యకరముగా యేసు యొక్క బోధనలు వ్రాత రూపములో భద్రపరచబడి మనయొద్దకు చేరినవి. ఆ విలువైన సత్యములు అందించుటకు దేవుడు కొందరిని ఎన్నిక చేసుకొనెను. దైవ వర్తమానాలను తన ప్రవక్తల ద్వారా వ్రాసి విశ్వాసముతో భద్రపరిచే విధముగా మనపై దేవునికి నమ్మకమున్నదని దీని ద్వారా తెలుసుకొనగలుగుచున్నాము.

బైబిలుకు సంబంధించిన ప్రాథమిక చేతి వ్రాత ప్రతులు ఇప్పుడు ఎక్కడా లభించుటలేదు గనుక మేము బైబిలును నమ్మలేకపోతున్నామని ఎవరైనా మాట్లాడగలిగితే మీరు ఏ విధముగా జవాబిస్తారు? అది నిజముగా ఎందువలన బలహీనమైన వాదన?

సోమవారం **నవంబరు 2**

సాహిత్య సంబంధ రచనలు మరియు శైలి

బైబిలులో అనేక రకాలైన రచనా శైలిలను దేవునిచేత ప్రేరేపింపబడిన ఆయన వర్తమానికులు ఉపయోగించిరి. కొన్ని చోట్ల దినచర్య వ్రాసినట్లుగా కనిపిస్తుంది. (సంఖ్యా 33:1-49 చూడుడి) మరొక కోణములో చూచినట్లయితే దానియేలు, జెకర్యా మరియు యోహాను పుస్తకములలో కడవరి కాలములో సంభవింపబోయే విషయాలను గూర్చి వ్రాయబడెను. ఆ అంశములు ఎక్కువగా గొప్ప చిహ్నములతోను, విశ్వమునకు సంబంధించిన వాటిని గూర్చి, వాటితో పాటు పరలోక నివాసుల వర్ణనలతో నిండియున్నవి.

యెషయా 13:1 చదువుడి, ఇక్కడ యెషయా అందించుచున్న వర్తమానమును బైబిలు ఏ విధముగా సూచిస్తుంది?

కొన్నిసార్లు ప్రవక్తలకు కలిగిన దర్శనములను దివ్య వాక్యములు (ఓరకల్సుగా) పిలువబడుచున్నవి. అనగా దేవుని యొద్ద నుండి బహిరంగపరచబడినది అనే అర్థమును కలిగియున్నది. కొన్నిసార్లు ఆ మాటను భారమైనది అని కూడా తర్జుమా చేయబడెను. అనేక సందర్భాలలో సమాంతరముగా సాదృశ్యమైన విషయాలను కవితాత్మకముగా (పద్యరూపములో) వ్రాయబడినట్లు బైబిలు యొక్క నూతన తర్జుమాలు చూపిస్తున్నవి. పద్యములో కొన్ని వరుసలు మరల మరల చెప్పడమనే విషయాన్ని సమాంతరముగా వున్న సాదృశ్యమును "పేరలెల్లిజమ్" అని అంటారు. ఉదాహరణకు: ఆ దినమున వారు తమ చేతులు చేసిన బలిపీఠముల తట్టు చూడరు. దేవతాస్తంభమునైనను, సూర్యదేవతా ప్రతిమలనైనను తమ చేతులు చేసిన దేనినైనను లక్ష్యము చేయరు. (యెషయా 17:7) "మేకర్-సృష్టికర్త మరియు హోలీ ఒన్ పరిశుద్ధుడు". ఇవి ఒకదానితో ఒకటి సమాంతరముగా ఉన్నవి ప్రతి ప్రతిబింబం ఇతర ప్రతిబింబం కొరకు ఎక్కువ సమాచారమును అందిస్తున్నది.

దేవుని వర్తమానికులు సాధారణమైన సాహిత్యమునే అనగా రూపకాలంకారములు, మరియు అతిశయోక్తులును కూడా వారి వర్తమానాలలో ఉపయోగించేవారు. వారి వర్తమానాలను బాగుగా, అర్థము చేసుకొని వాటిని అనుసరించి నడుచుకొనుటకు ప్రవక్తలు ఎటువంటి భాషాశైలిని అనుసరించారో తెలుసుకొనుట అవసరం.

తరచుగా లేఖనాలలో కనిపించే మరొక సాహిత్య శైలి ఏమిటంటే? "నిబంధన చట్టము" ఉదాహరణకు యిర్మీయా 2:4-9లో యిర్మీయా చూపించేదేమంటే తన ప్రజలు నిబంధనా నియమములను మీరుట ద్వారా న్యాయపరమైన ఫిర్యాదును దేవుడు చేస్తున్నట్లు యిర్మీయా తెలియజేసెను. న్యాయస్థానమునే చిత్ర రూపముగ ఉపయోగించి గ్రంథకర్త దేవునిని శిక్షింపచేసే దేవునిగా చూపిస్తూ దానికి కారణాలను ఆయన తీర్పులో చూపించుట అందులో భాగము.

లేఖనములలో ప్రవచనమునకు సంబంధించిన విషయాలు వ్రాయబడియున్నవి. దానిలో చరిత్ర, కీర్తన, ఉపమానములున్నవి. యిర్మీయా ద్వారా దేవుడు ఇచ్చిన వర్తమానములన్నిటినీ ఒక పుస్తకముగా సిద్ధము చేయమని యిర్మీయాకు దేవుడు చెప్పెను. (యిర్మీయా 36:2) అదే సమయములో నూతన నిబంధన రచనలన్నియు పత్రికలరూపములో సమాజములకు సంబోధించడం జరిగింది. ఒక భాషాశైలికి వేరొక భాషాశైలికి మధ్య ఎటువంటి తేడాను చూపించలేదు. పాత నిబంధన ప్రవక్తల వర్తమానాలకున్న విలువే పౌలు పత్రికలకు కూడా ఇవ్వబడినవి. ఎందుచేతనంటే పౌలు తాను వ్రాసిన పత్రికలు కూడా పరిశుద్ధాత్మ ప్రేరణతోనే వ్రాసినట్లు తగిన ఆధారములను చూపగలిగెను. (1కొరింథి 7:10,12,40 చూడుడి)

దైవావేశము వలన ప్రతి లేఖనము వ్రాయబడినదని బైబిలు చెప్పుచున్నను కొన్ని సందర్భాలలో మానవ జ్ఞానమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తుంది. అటువంటి ఆలోచనా విధానము ఎందువలన ఆధ్యాత్మిక పతనమునకు దారితీయును?

మంగళవారం నవంబరు 3

సాహిత్య సంబంధమైన సహాయకులు

యిర్మీయా 36:17,18 మరియు రోమా 16:22 చదువుడి. బైబిలు గ్రంథకర్తలు సాహిత్యసంబంధమైన సహాయకులను ఉపయోగించుకొనెను అనే విషయమును గూర్చి ఈ వాక్యములు మనకేమి చెప్పుచున్నవి?

యిర్మీయాకు దేవుడిచ్చిన వర్తమానములను తానే స్వయంగా వ్రాయగలిగినవాడే. అయితే యిర్మీయాకు వచ్చిన ప్రవచనములను నమ్మకముగా వ్రాయుటకు, దేశ నాయకులతో ఆ వర్తమానములను పంచుకొనుటకు ఆయన ఒక లేఖకుడి (శాస్త్రి)పై ఆధారపడెను.

సాహిత్య సంబంధమైన సహాయకుల సేవలపై ప్రవక్తయైన యిర్మీయా ఒక్కడే కాదు, బైబిలులోని ఇతర ప్రవక్తలకూ దైవ వర్తమానములను వ్రాయుటకు ఇతరులతో పంచుకొనుటకు లేఖకులపై ఆధారపడిరి.

నూతన నిబంధనలో తెర్తియు ఈ పత్రికను వ్రాసినట్లు చెప్పుకొందురు (రోమా 16:22) రోమా పత్రిక ఆరంభమునుండి పరిశీలిస్తే పౌలు ఆ పత్రికలో ఏమి చెప్పాలని ఆశపడెనో వాటిని మాత్రమే తెర్తియు వ్రాసినట్లు తగిన ఆధారములున్నవి. తెర్తియు పౌలుకు ఒక కార్యదర్శిగా సాహిత్య సంబంధమైన సహాయకుడుగా పౌలు మాటలను లిఖిత రూపములో పెట్టెను.

ఇటువంటి విధానము పౌలుకు ఏమీ అసాధారణమైనది కాదు. కొలొస్సయులకు థెస్సలోనీయులకు వ్రాసిన పత్రికల ముగింపు భాగములో పౌలు అనేకులకు వందనములు తెలియజేస్తూ "నా స్వహస్తములతో వ్రాసిన (కొలస్సె 4:18; 2థెస్సలో 3:17) ఆ పత్రికలను తన స్వహస్తములతో వ్రాసినట్లు పేర్కొనెను. అనగా దీని ప్రకారము పౌలు ఎవరో ఒకరి మీద తన పత్రికను వ్రాయుటకు ఆధారపడెనని అర్ధమగుచున్నది. లేనియెడల అనేక అనుమానములు ఈ పత్రికలను గురించి లేవనెత్తుటకు అవకాశములన్నవి. వాటిని నివృత్తి చేయుటకు పౌలు తానే తన స్వహస్తముతో వ్రాసినట్లు చివరిలో తెలియపర్చెను".

అనేక మంది వ్యాఖ్యానకర్తలు పౌలు వ్రాసిన వివిధ పత్రికలలో ఉన్న సాహిత్య శైలిలో ఉన్న తేడాను చూపించి, పౌలు ఎవరో సహాయకులచేత తన పత్రికలను వ్రాయించి యుండవచ్చునని ఒక తీర్మానమునకు వచ్చియున్నారు. అదే విధముగా పేతురు వ్రాసిన పత్రికల విషయములో కూడా 2 పేతురుకు వ్రాసిన పత్రికలోని భాషాశైలి మొదటి పేతురు పత్రికలో ఉన్నట్లు లేదు. గ్రీకులను ఉద్దేశించి వ్రాసిన ఈ పత్రిక విషయములో పేతురు ఎవరో సహాయకుని నియమించుకొని ఆ పత్రికను తనతో వ్రాయించి యుండవచ్చును అనుకొనుటకు ఆస్కారమున్నది. గ్రీకు భాషలో మంచి ప్రావీణ్యము సంపాదించిన పౌలే సహాయకుల సేవలను ఉపయోగించుకొనియుంటే, పేతురు మాతృభాషయైన అరామిక్ అయినందున గ్రీకు భాషలో పత్రికను వ్రాయవలసినపుడు తప్పనిసరిగా సరియైన గ్రీకు పదాలు ఉపయోగించుటకు సహాయకుల సేవలను ఉపయోగించియుండవచ్చును" –ఎస్.డి.ఎ బైబిలు వ్యాఖ్యానము, సంపుటి 5, పుట 186.

దీనింతటిని బట్టి దేవుని వర్తమానికుల తలంపులకు, భావములకువిశ్వాసముతో అంగీకరిస్తూ మాటలు మరియు వాక్యములు వ్రాసేటప్పుడు కనిపించే తేడాలు, వాటిని వ్రాయుటకు ఉపయోగపడిన సహాయకుల భాషాశైలి పైన వారి యొక్క సామర్థ్యముపై ఆధారపడుట వలన వేర్వేరు భాషా శైలి అక్కడక్కడ కనిపిస్తుంది. ఇక్కడ గమనించవలసింది ఏమిటంటే "తలంపులు" ప్రేరేపింపబడినవి అవి వ్రాసేటపుడు ప్రేరేపింపబడినవి

కానవసరములేదని గుర్తించాలి.

బుధవారం **నవంబరు 4**

సాహిత్య మూలములు

"ప్రసంగి జ్ఞానియై యుండెను. అతడు జనులకు జ్ఞానము బోధించెను. అతడు ఆలోచించి సంగతులు పరిశీలించి అనేక సామెతలను క్రమపరచెను ప్రసంగి యింపైన మాటలు చెప్పుటకు పూనుకొనెను. సత్యమును గూర్చిన మాటలు యదార్థ భావముతో వ్రాయుటకు పూనుకొనెను" (ప్రసంగి 12:9,10).

పైన పేర్కొనబడిన వాక్య సముదాయమును బట్టి సొలోమోను వ్రాసిన సామెతలన్నియు ఆయన స్వతహాగా వ్రాసినవి కాకపోవచ్చునని రూఢియగుచున్నది. దేవుని యొక్క ఆత్మ ప్రేరణ క్రింద అనేక సూక్తులను సేకరించి తగిన మాటలను వ్రాసెను. ఎక్కువసార్లు సామెతలు 31లో ఉపయోగించబడిన "గుణవతియైన స్త్రీ" అనే పదజాలము అపరిచితమైన లెమూయేలు రాజు యొక్క తల్లికి చెందిన మాటలే గాని సొలోమోను మాటలు కావవి (సామెతలు 31:1). సామెతలకు చెందిన సాహిత్యము మీద ఐగుప్తు సాహిత్యము యొక్క ప్రభావము ఉన్నట్లు కొన్ని ఆధారములు నిరూపించుచున్నవి.

అదే రీతిగా పాతనిబంధన కాలము నాటికి ప్రేరేపింపబడిన చరిత్రకారులు అప్పటిలో వారికి అందుబాటులో ఉన్న చారిత్రాత్మక విషయాలను ప్రాచీన గ్రంథాల నుండి సేకవరించి దేవుని ప్రజల యొక్క వృత్తాంతమును చాలా నమ్మకముగా మనకు చేరవేసినట్లు చూడగలము.

1రాజులు 11:41; లూకా 1:1-4; యూదా 14,15 చదువుడి. దేవుని చేత ప్రేరేపింపబడిన బైబిలు రచయితలు, బైబిలుకు సంబంధము లేని మూలములనుండి సేకరించిన విషయాలను బైబిలులో వ్రాయడమును గూర్చి ఈ వాక్యము లేమి చెప్పుచున్నవి?

ఎజ్రా మరియు నెహెమ్యాలు కూడా బైబిలును వ్రాసిన ఇతర రచయితల జాబితాలోనికి వస్తారు. వారు వ్రాసే వర్తమానాలు నమోదు చేయబడిన చారిత్రాత్మక సమాచారముపై ఆధారపడి వ్రాసిరి. ఎజ్రా యెరూషలేము పారసీకమునకు చెందిన విషయాల గూర్చి పారసీక దేశపు రాజు యిచ్చిన ఆజ్ఞ పత్రములను తాను బైబిలులో వ్రాసిన వర్తమానాలను నకళ్ళను జత చేసి వ్రాసెను. (ఎజ్రా 4-7 చూడుడి) నెహెమ్యా కనుగొనిన వంశావళి నమోదు పత్రాలను ఆయన వ్రాసిన వివరణలో పొందుపరచెను (నెహెమ్యా 7:5-72 చూడుడి).

దేవుని చేత ప్రేరేపించబడిన బైబిలు గ్రంథకర్తలు అనుసరించిన ఈ విధానము నూతన నిబంధన రచయితలలో కూడా కనబడుచున్నది. లూకా యొక్క అనుభవము ద్వారా తెలిసిన విషయమేమంటే, దైవావేశము ఎవరికైతే కలుగుతుందో వారి మానసిక స్థితిని అనుసరించి వ్రాయడం జరిగింది. అంతేగాని వారిని ప్రత్యేకమైన రచయితలుగా

పరిగణించలేదు. ఇక్కడ ఒక రచయిత ఉన్నాడు. అతడు పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడి నోటి మాటగా అతడికివ్వబడిన వర్తమానమును అందుబాటులో ఉన్న క్రీస్తు యొక్క జీవిత విశేషాలను మూలముగా తీసుకొని, సేకరించిన సమాచారమును తన వివరణలో చేర్చి వ్రాసెను"- ఎస్‌డి ఎ బైబిలు వ్యాఖ్యానము సంపుటి 5, పుట 669.

యూదా బైబిలులో అధికారికముగా చేర్చబడని 1 హానోకు 1:9 నుండి రెండు నిబంధనల మధ్య కాలములో యూదుల రచనలలో నుండి ఉదాహరించెను. వారి పేర్లు తెలియచేయకుండా పౌలు కూడా గ్రీకు తత్వవేత్తల రచనలనుండి తన రచనలలో ఉదాహరించెను (అపో.కా. 17:28; తీతు 1:12 చూడుడి).

బైబిలు రచయితలు వేరుగానే దర్శనముల ద్వారా, కలల ద్వారా మార్గనిర్దేశము పొందినను ఇతర మూలమునుండి సేకరించిన సమాచారమును, దైవావేశ వర్తమానలలో చేర్చినపుడు పరిశుద్ధాత్మ నిలువరించలేదు. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

గురువారం **నవంబరు 5**

దైవ సందేశము మరియు మానవ అసంపూర్ణతలు

(2కొరింథి 4:7లో దేవుని ఐశ్వర్యమును గూర్చి పౌలు ఏమి చెప్పాడు?)

భూ సంబంధమైన మంటి ఘటములకు (మానవులకు) దేవుని యొక్క ఐశ్వర్యమును అప్పగించెను. ఆ విధముగా చేయుట ద్వారా మన సొంత బలహీనతలకు బదులుగా దేవుని శక్తిని ప్రదర్శించుటకు వీలౌతుంది. దేవుని ప్రవక్తలు లోకాతీతమైన శక్తి ద్వారా భద్రపరచబడిన వారి వ్యక్తిగత అపజయముల నుండి వేరుచేయబడిన వారుగా కాకుండా, తోటి మానవుల వంటివారే అని లేఖనాలు బయలుపరచుచున్నవి. ఉదా: మోషే, ఏలియా, దావీదు, యోనా మరియు పేతురు వంటివారు అనేకులున్నారు. అందుచేత వారి రచనలలో మానవ అసంపూర్ణతలు కనిపించుట సహజమే.

క్రీస్తు నందు బయలుపర్చబడినట్లు దైవికము మానవ కలయిక అనునది బైబిలులో కూడా ఉనికిలో వున్నది. బయలుపర్చబడిన సత్యములన్నియు, దైవావేశము వలన అనుగ్రహింపబడినవే అయినప్పటికీ ఆ సత్యములు మానవుల మాటలలోనే వ్రాయబడి మానవ అవసరాల నిమిత్తము ఇవ్వబడినవే- ఎలెన్ వైట్ సంఘ సాక్ష్యములు, సంపుటి 5, పుట 74:7

దేవుని వర్తమానికులకున్న మానవత్వము, వారు ప్రజలతో దేవుని సందేశమును పంచుకొను నిమిత్తము పిలువబడినవారైనప్పటికి ఏ మాత్రము మారదు. పౌలు 2కొరింథి 4:7లో ఈ విధంగా వ్రాసెను. దేవుని వర్తమానికులు వాడిన పదజాలమును నేడు మనకు సులభంగా అర్థముకాని విషయాలను వాడినను పరిశుద్ధాత్మ వారిని ఆపలేదు. ఆ వాక్యాలతో

కొన్ని చాలా సంకుచితముగా ఉండుటచే కలవరపాటుకు గురిచేసే విధముగా ఉన్నప్పటికిని విశ్వాసులైన క్రైస్తవులుగా మనకు కొన్ని విషయాలు అర్థము కాకపోయినను దేవుని వాక్యానికి మనము లొంగిపోవలెను.

బైబిలును తరువాత వ్రాసిన వారు అసందర్భమైన పొరపాట్లను బైబిలుకు ఆపాదించినను కొన్ని సమస్యలుగా కనిపించే వాక్య భాగాలు మనము ఆ వాక్యాలను అర్థము చేసుకున్నామా లేదా అని మనలను మనమే ప్రశ్నించుకోవాలి. అవసరమనుకుంటే అదే విషయమును గూర్చి అదనపు అధ్యయనము చేయవలసి ఉంటుంది. అప్పుడు సమస్య పరిష్కారమవ్వవచ్చు.

కనిపించే ప్రతి చిన్న పొరపాటును మనము పరిష్కరించలేకపోవచ్చును. అక్కడివ్వబడిన వర్తమానము ముఖ్యమేగాని అర్థముగాని చిన్న చిన్న విషయాల వలన అది లోప భూయిష్టమైనదిగా చూడకూడదు. అయితే ఏది ఏమైనా లేఖనములలోని దైవ సత్యములందు మనము నమ్మకముంచి దేవుని వర్తమానికులలో వున్న అసంపూర్ణతలకు విలువ నివ్వవలసిన పనిలేదు. దేవుడు తన వర్తమానములను దైవావేశములో అసంపూర్ణతలతో వున్న మానవుల చేతనే మనకు అనుగ్రహించెను. మనము దేవుని వాక్యము నందు విశ్వాసముంచాలి.

దేవుడు తన ప్రాథమిక వర్తమానికులుగా పాపరహితులైన దేవదూతలను ఎన్నిక చేయకుండా అపరాధములు చేసే మానవులనే ఎందుకు ఎన్నిక చేసుకున్నాడనుకొనుచున్నారు?

శుక్రవారం **నవంబరు 6**

అదనపు అధ్యయనం-ఎలెన్ జి వైట్ యొక్క రచనలు

ఇంతవరకు బైబిలులోని దేవుని యొక్క వర్తమానికుల విషయములో ఈ వారమంతా మనము చదువుకొనియున్నాము. మనము చదువుకొనినటువంటి విషయాలే సమాంతరముగా ఎలెన్ వైట్ అనుభవములోను వర్తమానములలోను కనిపించుచున్నవి.

1909 సంవత్సరములో ఎలెన్ వైట్ ఈ విధముగా వ్రాసిరి. నా ప్రాణమును కోల్పోయేంతటి ప్రమాదమును నేను ఎదుర్కొన్నాను. నా ఆరోగ్యము క్షీణించిపోవుట వలన నేను వ్రాయలేని స్థితిలో వున్నాను. అయితే ఒకరాత్రి ప్రభువు దూత నా పడక ప్రక్కన నిలువబడి ఈ విధముగా చెప్పెను. నేను నీకు అనుగ్రహించిన విషయాలపై నీవు వ్రాయవలెను. అందుకు నేను వ్రాయలేనని చెప్పితిని. మరొకసారి నాకు ఆజ్ఞ ఇవ్వబడింది. నేను నీకు తెలియపరచిన విషయాలను వ్రాయుము. నేను ప్రయత్నించాలనుకొని ప్రక్కనే ఉన్న బల్లమీద ఉన్న అట్టను తీసుకొని వ్రాయుట మొదలు పెట్టగా నాకు ముందుగా చెప్పిన మాటలను సులువుగానే కనుగొనగలిగితిని. – ది జనరల్ కాన్ఫరెన్స్, బులెటిన్ మే 31,1909.

దైవావేశము వలన లేఖనాలను వ్రాసిన గ్రంథకర్తలవలె, ఎలెన్ వైట్ కూడా సాహిత్య సహాయకులను ఏర్పాటు చేసుకొనెను. ఆమెకు కార్యదర్శకులుగా పనిచేసినవారు ఒక పుస్తకమునకు సంపాదకులు చేసే పనివంటి పనిని ఆమెకు వారు చేసేవారు. వారి స్వంత తలంపులను చేర్చకుండా గ్రంథకర్త యొక్క వర్తమానాలను వ్రాసెడివారు. వారు సహాయక గ్రంథకర్తలు కాదు. ఎలెన్ జి వైట్ ఏ వర్తమానమునైతే సిద్ధపర్చేదో దాని మీదనే పనిచేసి వారి హస్తములతో వైట్ నిర్దేశించినట్లు వ్రాసెను. వైట్ వారికి వర్తమానాలు వ్రాసియిచ్చేవారు. వాటిని సంపాదకులుగా పనిచేసినవారు వ్రాసేవారు. మరికొందరికైతే వైట్ నోటి మాటతో వర్తమానము చెప్పేది కాదు. ఆమెకు కార్యదర్శులుగా పనిచేసే వారు వ్రాసి ఇచ్చేవారు.

ఎలెన్ వ్రాసేటప్పుడు ఇతర మూలముల నుండి సేకరించిన సమాచారములను ఆమె రచనలలో చేర్చేవారు. అట్టి సమాచారము రచనలలో ఉదహరించేవారు. ఆమె వ్రాతలను చదివేవారికి ఇతర మూలాల నుండి తీసుకొనిన పుస్తకాలను కూడా చదవమని ప్రోత్సహించేవారు. ఎందుకంటే ఆ పుస్తకాలను వ్రాసిన గ్రంథకర్తలను మోసము చేయుటగాని, అన్యాయముగా సమాచారమును చోరీ చేయుటకు కాదుగాని ఆ పుస్తకాలలో ఉన్న అనుకూలమైన భాష సత్యమును ఇతరులకు పంచే విషయములలో నుండి ఆమె చెప్పాలనుకున్నది అందులో ఉంచుట వలన ఇతరులు వ్రాసిన వాటిని చదవమని ప్రోత్సహించెను.

అసందర్భము లేక కచ్చితముగాని విషయాలను గూర్చి ఏమి చేసెను? నేను తప్పులెన్నడు చేయుట లేదని చెప్పుటలేదు. దేవుడొక్కడే తప్పుచేయనివాడు. అందుచేత నా రచనలలో తప్పులుండవని ఎన్నడూ చెప్పను. "ఎన్నికచేయబడిన వర్తమానములు", పుస్తకము 1 పుట 37.

ఆమె వ్రాసినవి కొన్ని అర్థముకాకపోవచ్చు. అదే సమాచారము ఇతరులతో పోల్చితే సరిపోకపోవచ్చు. ఆమె మానవ జీవితము, ఎన్నడు ఆమెకు కలిగిన దైవ పిలుపును బట్టి మానవాతీతము కాదని ఆమె నమ్మెను. అందరివలె ఆమె ఒక్కొక్క దశలో ఎదుగుచూ పరిపక్వత చెందెను అనే విషయాన్ని ఆమె రచనలలో బయలుపర్చబడెను.

ఆమె వ్రాసిన ప్రతిమాట పరలోకములో నుండి నేరుగా రాలేదని ఆమె చెప్పెను. కొందరు అది నమ్మారు. అది నిజము కాదని ఆమె చెప్పెను. కొన్నిసార్లు సాధారణ వ్యక్తులతో మాట్లాడినప్పుడు దేవుని ఆత్మ ద్వారా ప్రేరేపించబడిన మాటలు కావు అవి. "ఎన్నిక చేయబడిన" వర్తమానములు పుస్తకము 3, పుట 58.

❈✶❈